రెడ్డి గూడెము ఎద్దువాగులోని మంచి నీళ్లతో కడుగుదము లెండిక లెండు! మురాద్ జిందాబాద్!' అని ఉపన్యసించి మురాద్ కేసీ పాము నాలుకలవలె తన రెండు చూపులను సారించెను.

అప్పుడు మురాద్ లేచి—'భాయీ! మా వంశభార మంతయు మీ భుజములపై నున్నది. అది నిలిచెనా మీరును నిలుతురు. అది కూలెనా మీరును కూలుదురు. మరియొకటి గురుతు చేయుదును. మీరు కారణములేనిదే కత్తి పట్టకుడు! అని యెదురుగా నున్న కలశములజూపి లోని కేగెను.

అంతట బజ్జు—'చూచితిరా నవాబుగారిబుద్ధి! ఇపుడు తగిన కారణమున్నదిగాన కత్తిపట్టుడను కొండంత అభిప్రాయ మీ కొసవాక్యములో వాడు కూరిపోయెరి. అని సభలో నున్న వారలందరకును తాను మురాద్ తరఫున మరల కలశముల జూపెను. అప్పు డందరును పానగోష్ఠి యొనరించి ఒకరొకరే దివాణపు ముంగిటికి వచ్చి,

'అరే నే పఠాన్
అరే నే నరబ్
మురాద్ కా గులామ్
కరీమ్ కా సలామ్
కల్లు తాగితే సేర్
ఒళ్లు ముళ్లు, కాఫిర్

నల్ల తాగుదాం ఫిర్
అల్లా హో అక్ బర్'

అని పాడుకొనుచు జెండావైపుగా నడచిరి.

౨

గప్పాల దిబ్బకు నలువంకల నున్న గుడిసెలలోనుండి వచ్చిన యొక యేబదిమంది కట్టుజుట్టు ఆ జెండా కట్టుచుట్టును నిలువబడెను. చుట్టుపక్కల పంచలలో మరి వందమంది కోతుల వలె కూర్చుండి తరిలో దూకుటకు వేచుచుండిరి. ఎఱ్ఱ గందము రాచిన ఆడువారి మొగములు గూండ్లనుండి అరుణ బింబముల వలె కనబడుచుండెను. వారి చేతులను రాలురప్పలే అలంక రించెను.

మొదటి తాకిడిలో రాగల ప్రమాదమును బజ్జు గ్రహించెను! రజాకార్లగుంపు ముందు ముందులకు తోసికొని పోవుచుండగా తాను వెనువెనుకనే నిలుపబడి—'పులుంలడ్డము వచ్చినను సరే, మీరు మీ ప్రాణముల నొడ్డి ఝుండా పీకి చింపి మట్టి తగులబెట్టి పారవేయవలెను. నేనిదేపోయి మురాద్ వంశమువారి కరీంఝుండా చేసి తేగలను. దానిని మీ రక్కడనే పాతవలెను. మనము మొదటనే దానిని మనతో తీసికొని రాక పోవుట చెడ్డ తప్పిదము. నేను దానిని దిద్దుకొని వచ్చెదను నేను లేనని మీరు పిక్కబలము చూపకుడు. అట్లు చూపు

లేము' అని మరి యొకడనెను. 'ఒరే వాండ్రకు మంచిశాస్తి జరిగెను. వారి యాలుబిడ్డల నందరను పఠానులెత్తుకొని పోయిరి. వీండ్రు అడ్డము పోయి కన్నులు లొట్టలుపడి కొందరును కాళ్ళు సొట్టలుపడి కొందరును బండ్లమీద ఇండ్లకు చేరిరి' అని వేరొకడు చెప్పగా అచటనున్న అందరకును మూపులు మూడాయెను.

గౌరమ్మగదిలో సాంబ్రాణిపొగ బూసరవెల్లులవలె చీకటులలో పాకిపోవుచుండెను. మంచిగంధపు పరిమళము మద్యభాండమునకు మందార్ చెప్పుచుండెను.

అప్పుడు ఫాతిమా బసవగౌడుకొడుకు వేషముతాల్చి తాటాకులగొడుగులో గౌరమ్మ ఇంటి ముంగిటికి వచ్చెను. అరుగుపై కుక్కిమంచములో కుళ్ళుచున్న బసవన్న కనులెత్తి చూచెను. కొడుకు కాటమయ్య!

బసవనకు సగము బరువుపోయెను. 'ఇంత ప్రొద్దుపోయి వచ్చితివి! ఇపుడేమితిండి? నాయనా! వెచ్చగా పడుకొమ్మని అతడు తన మిగిలిన బరువునుగూడ పోగొట్టుకొనెను. కాటమయ్య వేషములోనున్న ఫాతిమా ఆ సాంబ్రాణిపొగలనుబట్టి సూటిగా గదిలోనికివెళ్లెను. గౌరమ్మగుండెలు ఝల్లుమనెను. ఎదుట మగడు! ఆమగడువేషము తొలగించెను. ఫాతిమా!

పలువురు రజాకార్లతో రెండువందల టపాకాయలతో ఒక తుపాకికట్టెతో బజ్జువచ్చి వానను తిట్టుకొనుచు బసవగౌడు

